# అపశ్రుతులు

స్వార్థమనేది మానవునిలో అనాదినుంచీ వున్నది. ఆదిమ కమ్యు
నిస్టు సమాజాన్నుండి నేటి ఫాసిస్టు సమాజంవరకూ జరిగిన పరిణామాల
పరిశీలిస్తే ఈ విషయంలో ఎవ్వరూ సందేహపడనవసరంలేదు. "నేను
"నాది "నాకొరకు" అనే భావాలే స్వార్థానికి ప్రాతిపదికలు.
"అహం" మానవునిలో పోనంతకాలం అతనిలో "స్వార్థం" వున్నద
మనం భావించుకోవాలి. అయితే కొన్ని రకాల స్వార్థాలు మన దృష్టి
స్వార్థాలకుమల్లే కనిపించవు.

మానవుడు చేసే ప్రతిపనిలోనూ అంతో యింతో ఈ స్వార్థమ
వుండక తప్పదు. ప్రేమ, డబ్బు, దేశభక్తి, యుద్ధం, కవిత్వం, కళ మొ
లైనవాటిల్లో గూడా స్వార్థం మరొకరూపంతో ప్రత్యక్ష మవుతూ నేవు
అయితే వీటికి సమాజం "మంచి" ముద్రవేసింది గనక వీటిని మనం స్వా
లుగా పరిగణించలేకపోతున్నాము."

వ్యక్తికి సంబంధించినది మాత్రమేగాక సమిష్టికి సంబంధించినదిగూడ
స్వార్థమే అవుతుంది. కానీ, వ్యక్తిగతంగా వున్నప్పుడు స్వార్థానికి ఇచ్చి
విలువ, సమిష్టి సందర్భాన మారిపోతున్నది. కొన్నిరకాల స్వార్థాలు
వ్యక్తికి గాక, ఒక వర్గానికో, సమాజానికో, దేశానికో సంబంధించివుంటాయి
వీటిని మనం "మంచి"గా పరిగణించి అభినందిస్తున్నాము. వీటిల్లో మన
తప్పు కనిపించటం మానేసింది.

నిత్య జీవితంలో—మనకు తెలియకుండానే, ఎన్నిరకాల స్వార్థాల
మనం ప్రదర్శిస్తుంటామో తెలుసుకొంటే, మానవునిలో ఏనాటికయి
"స్వార్థం" అనేది పోతుందా అని సందేహం రాకపోదు. "వొస్తుంద
అని ఎవరన్నా అంటే, ఆ వొచ్చింది "నిస్వార్థం" కాదనీ, "నిస్వార్థం
లాగా కనిపిస్తున్న స్వార్థమేననీ చెప్పుకోవలసివొస్తుంది. ఎందుకంటే
వ్యక్తిలో ఏమాత్రం తక్కువ మోతాదులోనయినా సరే "స్వార్థం"

పోతే, ప్రపంచంలో శూన్యం తప్ప యింకేమీ మిగిలివుండటానికి
అవకాశంలేదు.

* * * *

కన్నబిడ్డకంటే అమితానురాగంతో ఆ పిల్లవాణ్ని కోయదంపతులు
పెంచుతున్నారు. అతని కుల శీలాదులతో వాళ్ళకు నిమిత్తం లేకపో
యింది. వాళ్లు చాలా కాలంనుండీ పిల్లలకోసం కలవరిస్తున్నారు. ఆ అసం
తృప్తి ఈ బిడ్డతో తీరిపోయింది. ఉదయంపూట తనకు అడవిలో దొరకి
నందున, ఆ పిల్లవాడికి 'ఉదయదత్తుడు' అని నామకరణంచేశాడు కోయ
నాయకుడు. ఆ పిల్లవాడు కోయగూడెంలో రెపరెప పెరుగుతున్నాడు.

ఐదో ఏట ఉదయదత్తునిచే అక్షరాభ్యాసం చేయించారు, అయితే
'దత్తు'కు చదువుచెప్పే గురువుగారి విజ్ఞానంయావత్తూ దత్తు గ్రహించేందుకు
పది సంవత్సరాలుగూడా పట్టలేదు.

ఒకనాడు తీరికసమయంలో కోయనాయకుడు—ఉదయదత్తు తండ్రి—
కొడుకును దగ్గరకుపిలిచి, జీవితాన్నిగురించి తనకు తెలిసినంతవరకూ చెప్ప
సాగాడు.

"నాయనా పదిహేనేళ్ళవాడివయినావు. భగవంతుడి దయవల్ల
సరస్వతిగూడా నీపట్ల సుముఖంగానేవుంది. మనిషికి చదువు కావలసిన
మాట నిజమే! అయినప్పటికీ అంతటితోనే పూరుకోవటం మంచిదిగాదు.
పెద్దపెద్ద పట్టణవాసులకు, నాగరీకులకు చదువు చాలా అవసరం. వాళ్లు
దానితోనే బతుకుతారు ఎక్కువభాగం. మనం పల్లెవాసులం. చదువు
కంటే శరీరకష్టం కావాలి. ఇక్కడ ఎంత చదువున్నా వ్యర్థమే! ఎందు
కంటే విపరీతంగా చదువుకొన్న వ్యక్తి ఏవిధంగా జీవిస్తాడో అక్షరం ముక్క
లేనివాడు గూడా అదేవిధంగా జీవిస్తాడు ఇక్కడ."

మధ్యలోనే "తండ్రి" మాటలకు అడ్డువొచ్చాడు ఉదయదత్తుడు.

"అయితే ఇక్కడ మనుషుల్లో భేదాలు లేవన్నమాట. తెలివిగలి
గినవాడూ తెలివిలేనివాడూ ఒకే విధంగా జీవించే సమాజం అట్టే ఆరోగ్య
కరమైందిగాదు."

"విజ్ఞానానికి విలువ కట్టడం ఇక్కడివాళ్ళకు చాతకాదన్నమాట.
అంతేనా?" అన్నాడు ఉదయుడు కొంచెం ఆవేశంగా. అతని పచ్చని

మొఖం పలచగా జేవురించింది. కళ్లలోని ఎర్రజీరలు స్పష్టంగా బైటపడినాయి. చిరుచెమటతో శరీరం తడిసింది.

కొడుకు మాటలకు తండ్రి నవ్వుకున్నాడు. పదిహేను సంవత్సరాల కుర్రడు ఆవేశంతో ఈమాటలంటూంటే, ఆనందాతిశయంతో అతను చప్పున ఏమీ అనలేకపోయ్యాడు. మానవసంఘాన్ని దాని గమనాన్ని, సాంఘిక విలువల్ని అతను చర్చించటంకూడా వ్యర్థమే కావచ్చు. అంతే వయస్సుగల ఇతర కోయపిల్లలు ఎప్పుడూ వీటినిగురించి మాట్లాడలేదు. అసలు వాళ్ళబుర్రలకు ఇటువంటి విషయాలు వుంటయ్యనికూడా తోచదు. కొడుకుమాటలకు నాయకుడు నవ్వాడు.

“బాబూ! కుర్రతనం, కుర్రతనం. ఆవేశం పనికిరాదు నాయనా! ఆలోచనప్పుడు కాదు ఆవేశం వుండవలసింది, ఆచరణ సమయంలో. సమాజాన్ని గురించి ఆలోచించటం మనబోటివాళ్లకు మించినపని. విజ్ఞానం మానవునిలోని పశు ప్రవృత్తుల్ని ఛిద్రించేస్తుందంటావు. అది కేవలం భ్రమ. ఛిద్రం చేస్తున్నట్లు చేసినట్లు కనిపిస్తుంది పైకి. కాని ఆ ప్రవృత్తులు సమూలంగా పోవు. పోయినట్లుగా మనల్ని భ్రమలో ముంచుతుంది విజ్ఞానం. సమయం వొచ్చినప్పుడు ప్రతిమనిషీ, తనలోని పశుత్వాన్ని ప్రదర్శిస్తాడు.”

“అందరూ అట్లాగేవుండరు నాన్నా! నీవన్నమాట నిజమయితే లోకంలో విజ్ఞానానికి విలువలేకుండా పోవాలి. పశుత్వంలోనించి మానవత్వంలోకి పురోగమించిన మహామహులు ప్రపంచంలో చాలామంది వున్నారు. ప్రపంచచారిత్రకపుటలు తిరగవేస్తే చాలు, నేను చెప్పినవిషయంలోని నిజానిజాలు తేలిపోతవి” అన్నాడు ఉదయుడు.

నాయకుడు నవ్వాడు. కొడుకువీపును మెల్లగా నిమురుతూ అన్నాడు :

“నీతో వాదమెందుకు. ఆ విషయాలన్నీ పోనివ్వు. నేను ముసలివాణ్నయ్యాను. ఇంకెంతకాలం బ్రతుకుతానో చెప్పలేకుండావున్నాను. నా కోరికల్లా ఒకటే. నేను చావబొయ్యే లోపుగా నిన్ను సర్వసంపూర్ణుణ్ణి చేయాలి. నిన్ను గురించి నువ్వు ఆలోచించుకోగలిగేట్టు, నీ కాళ్ళమీద నువ్వు నిలబడగలిగేట్టు చేసిన తరువాత, ఈ లోకంలో నేను కోరదగిందేమి

ుండదు. చదువుకొన్నవాడివి గనక యెక్కువ చెప్పటం నీ కవసరం. కు విలువిద్య గూడా చెబుతాను నేర్చుకో. ఈ అడవిలో దాని అవుసరం యెంతయినా వుందని నీకు తెలిసేవుంటుంది. నీకున్న విజ్ఞానానికి తోడుగా ఈ నైపుణ్యంగూడా వుంటే చాలామంచిది. మనకున్న నాలుగు పల్లెలనూ చూసుకుంటూ ఒక యింటివాడవై సుఖించు, ఈ వృద్ధాప్యదశలో ఇంతకంటే నాకు కావలసినవి ఏమున్నయ్? ఈ పల్లెకు నువ్వే అధిపతివి. ఈప్రజ ంతా నీ కనుసన్నల మెలుగుతూంటారు. ఈ అరణ్యానికి నువ్వొక ామ్రాట్టువు.”

“నీ సలహాకు కృతజ్ఞుణ్ని. నీకు నామీదగల పుత్రప్రేమ నీచేత ట్లా అనిపిస్తోంది. ప్రపంచమంటే ఇంతేనా నాన్నా? ఈనాలుగు పల్లెలు, దివేలమంది ప్రజలు, పాతికయోజనాల మహారణ్యమేకాదు, మహాసము ంప్రక్క నీటిపడియలాంటిది లోకంలో ఈ నాలుగు పల్లెల విస్తీర్ణం. టికి అధిపతినని గర్వించే మానవుడు—వాడి దెంత తేలిక తత్వమయి ుంటుందో ఆలోచించు. చాలామంది పుడుతున్నారు. చస్తున్నారు. ాళ్ళ జీవితాలకి వెలుగు, వేడీ వుండవు. క్రిమికీటకాదులకూ వాళ్లకూ భేదం క్కడుంది? నిస్సారంగా నూరేళ్ళుబ్రతకటంకంటే మహోజ్వలంగా మూడు ఘడియలు బ్రతకటం చాలు.”

“పొరబాటు పడుతున్నావు ఉదయా! యువ్వనావేశం, నీలోని వివే ాన్ని, విచక్షణాజ్ఞానాన్ని మరుగుపరుస్తోంది. నూరేళ్ల జీవితమూ, ‘ఉజ్వ త’ కోసమని పాడుచేసుకోవటం వివేకమనిపించుకోదు. అమూల్యమైన వితాన్ని అపురూపమైన జీవితాన్ని...ధ్వంసం చేసుకోవటం యెందుకు?”

“అయితే పురుగులాగా చిరకాలం బ్రతకటమే మంచిదంటారా? నంతమైన ఈ భూమిపై చిన్న శకలానికి అధిపతినని ఎట్లా చెప్పుకోను?... ఈ ప్రపంచాన్నంతా జయిస్తాను. ఒక్కసారి ఈ ప్రపంచానికి అధిపతి ాతాను. అప్పటిగ్గానీ నాకు తృప్తివుండదు. కొన్నిఘడియలు ఆ స్థానంలో న్నతరువాత నేను ఏమయిపోయినా నాకు విచారంలేదు.”

“ఆశ చాలాచెడ్డది. వున్నదానితో తృప్తిపడాలి” అన్నాడు ఖండించి నాయకుడు.

ఇది అసమర్థులు అనవలసిన మాట. నాతో చెప్పబోకు నాన్నా. నీమాట లక్ష్యపెట్టనందుకు క్షమించు. బహుశా ఇది నా అజ్ఞానమే కావచ్చు. నాఅంతట నేనొక స్థితికివచ్చిందాకా నీమాటను వొప్పుకోలేను. యెందుకయినా మంచిది. రేపట్నుంచే విలువిద్య నేర్పించండి... తరవాత సంగతి ఆలోచించుకోవచ్చు."

ఉదయుడు వేగంగా వెళ్ళిపొయ్యాడు— అతను వెళ్ళినవైపు నాయకుడు కొంచెంసేపు నిశ్చలంగా చూసి, దీర్ఘంగా నిశ్వసించాడు.

"చాలా ఆవేశపరుడు. ఏంచేస్తాడో తెలీదు. ముందుముందు ఏమవుతాడో గూడా వూహించలేకుండా వున్నాను. ఇన్ని సంవత్సరాలు పెంచినా మాసాంప్రదాయాలు వొంటబట్టలేదు. అతని స్వతస్సిద్ధతను ఇక్కడి పరిస్థితులు చెప్పుకోదగినంతగా మార్చలేదు. పరిస్థితులను గూడా ఎదిరించి నిలబడగల స్వతస్సిద్ధత, వ్యక్తిత్వం మానవుడికి వుంటుందని నమ్మకపోవట మెట్లాగో తెలియటల్లేదు" అనుకొన్నాడు నాయకుడు తరవాత.

*　　*　　*　　*

ఇటువంటివి తండ్రీకొడుకుల మధ్య చాలాసార్లు జరిగినవి. కానీ ఉదయుడు మారలేదు. ఇక ముందుగూడా మారతాడనే నమ్మకం నాయకుడికిలేదు. వృద్ధాప్యంలో ఆదుకొంటాడు గదా అని ఆశించాడు ఉదయుణ్ని గురించి నాయకుడు. తీరాచూస్తే అతని ఆశలు విఫలమైపోయినయి. ఉదయుని ఔన్నత్యాన్ని చూచి సంతోషించటానికి బదులు దుఃఖించాల్సి వొస్తోంది. న్యాయంగా ఇందులో విచారపడవలసిం దేమీలేదు. కాంతిగా కొంతకాలం మాత్రమే బతికేకంటే మడ్డిగా చిరకాలం జీవించటం వ్యర్థమని ఉదయుడు నిర్ణయించుకోవటంలో ఆలోచించుకోవటానికి తగిందేమీ కనిపించదు. కానీ నాయకుడికిమాత్రం కనిపిస్తోంది. అతని స్వభావం అతనికి, ఉదయుని ఆశయాలన్నీ చెడ్డవిగా తోపింపచేసింది. ఇదీ కాదనటానికి వీల్లేదు. ఎందుకంటే నాయకుని దృష్టిలోంచి చూస్తే అవి అపురూపంగానే వుంటాయి ఎవరికైనా. అందుకే లోకంలో దేన్నయినా మనం 'మంచిది'— 'చెడ్డది' అని నిర్ణయించగూడదు. నీకు చెడ్డగా కనిపించింది. మరొకడికి మంచిగా కనిపించవచ్చు. అట్లాగే నీ మంచి మరొకడికి చెడ్డఅయ్యే అవకాశాలు గూడా వున్నాయి. నీదృష్టిలో అతను, అతని దృష్టిలో నువ్వూ

దుర్మార్గులు. అయితే వొస్తున్న చిక్కు ఎవరు దుర్మార్గులు, ఎవరు సన్మార్గులు అనేది తేలటం. తమతమ సంస్కారాలనుబట్టి మనుషులు ఏది తప్పో, ఏది ఒప్పో నిర్ణయించుకొంటారు. తాము అవలంబించేదీ, తమకు తెలిసిందీ మాత్రమే న్యాయమని సంకుచితంగా అనుకోవటంవల్ల వస్తున్న యిబ్బందులే యివి.

ఉదయుడు విలువిద్య నేర్చుకోవటం పూర్తయింది. అందులో చాలా నిపుణత్వాన్ని సంపాదించాడు. అతని చాకచక్యానికి అందరూ ఆశ్చర్యపోయారు. కొడుకు గొప్పతనానికి వృద్ధుడు అమితంగా సంతోషించినవాడయినాడు. కాని అంత సంతోషంలోనూ అతనికి విచారరేఖలు పొడచూపుతూనే వున్నాయి.

ఒకరోజు ఉదయం వృద్ధుడు లేచిచూసేసరికి కొడుకు పక్క ఖాళీగా వుంది. అతని విల్లంబులు గూడా కనిపించలేదు. వృద్ధుడు బావురుమని వుదయుని పక్కమీదబడి మొత్తుకున్నాడు.

"నాయనా పొరబాటు చేశాను. మహాప్రవాహాన్ని అడ్డగించాలని ప్రయత్నించాను. అందుకోసం గడ్డీగాదమూ రాళ్లూ రప్పలూ ప్రవాహానికి అడ్డువేశాను. కొంతకాలంపాటు ప్రవాహం ఆగిపోయినమాట నిజం. ఈ తాత్కాలిక ఫలితాన్ని శాశ్వతమని భ్రమించి మురిశాను. ఆనకట్ట తెగిపోయింది. అందుకు విచారించటం లేదు. ప్రవాహం గూడా చేజారిపోయింది. నీ ఆశయాలను ఆచరించటానికి నేను అడ్డమని తెలుసుకొని వాటిని చంపుకోలేక నానుండి వెళ్లిపొయ్యావు. నిన్న చేతులారా నేనే పోగొట్టుకొన్నాను. నా తెలివితక్కువకు తగినశిక్ష విధింపబడింది. భగవంతుడు నా అహం అణిచాడు.

ఈఘోరణిలో వృద్ధుడు వాపొయ్యాడు. కాసేపటికల్లా అతనికి మరికొన్ని విచిత్రవిషయాలు తెలిసివొచ్చాయి. తనలాగే కొడుకులు కనిపించకుండాపోయినవాళ్ళు ఈ పల్లెలో చాలామందివున్నారు. వాళ్ళందరు నాయకుడి యింటిముందుకొచ్చి గొడవచెయ్యసాగారు.

"ఏ డెవడో దిక్కుమాలిన వాణ్ని మనకొంపలో ప్రవేశపెట్టారు. వాడి కుల శీలాదు లేమిటో ఎవరికీ తెలీవు. తెచ్చారు. పెంచి పెద్దను చేశారు. మీకేవో వరగపెడతాడని మీ నమ్మకం— అసలు మొదటినించీ

వాడి వ్యవహారం అనుమానాస్పదంగానే వుంది. కుర్రవాడు కుర్రవాడుగా గాక అనుభవజ్ఞుడిలాగా ప్రవర్తించటం ఎపుడు మొదలు పెట్టాడో ఆనాటి నుండీ వాడిపట్ల మనం జాగ్రత్త తీసుకొనివుండాలిసింది. గతం గతః. వీడెట్లాపోయినా మా కభ్యంతరం లేదు. కాని వీడిమూలంగా పల్లెజీవనమే తారుమారయింది. రాత్రిళ్ళు మాపిల్లలందర్నీ అడవిలో పోగుచేసి ఏమి చేసుటో నూరిపోసేవాడు. చాలాకాలందాకా మా కా సంగతి తెలీదు. ఇప్పుడు మాపిల్లలు మాకుకాకుండాపొయ్యారు. మా మాట చచ్చినా వినటల్లేదు. అట్లా మాకంటికన్నా కనిపిస్తూవుండేవాళ్ళు. ఈ రోజున యాభైమంది కుర్రవాళ్ళు మాయమైనారు. దీని కేం జవాబు చెబుతారు? ఇంతకాలం మీమీది గౌరవంచేత ఈవిషయం మీదాకా రానివ్వలేదు. ఇక సహించటం అసంభవం. ఉదయుడు ఎక్కడ కనిపించినా చంపటానికి సిద్ధంగా వున్నారు. దేనికైనా ముందు మీతో చెప్పటం మంచిదని చెబుతున్నాం" అన్నాడు ఒకాయన. ఆయన ముగ్గురు కొడుకులూ ఉదయుని వెంట వెళ్ళారు.

నాయకుని స్థితి వర్ణనాతీతం. అతను ఈ నాలుగురోజులు ఇంటి నుండి బైటికిరాలేదు. నిండా ముసుగుపెట్టుకొని మూలనకూచుని కన్నకొడుకు పోయిననాటికంటే ఎక్కువగా విచారిస్తున్నాడు. భార్య ఓదార్చింది.

"ఊరుకోండి. అబ్బాయి ఎక్కడికీ పోడు. నాలుగైదురోజుల్లో తిరిగొస్తాడు. పట్నం చూడాలని నాతో అన్నాడు. బహుశా అందుకోసమే వెళ్ళివుంటాడు" అన్నది నాయకుని భార్య భర్తను వోదారుస్తూ.

"అయితే నాతో చెప్పిపోవచ్చుగా మరి. ఇట్లా ఇట్లా విషయం నాన్నా, అంటే నేను కాదనేంత మూర్ఖుణ్నికాదుగా!"

"వాడు అడిగిన వాటి నన్నింటినీ కాదన్నట్టుగా, దీన్నీ అంటారేమోనని భయపడివుంటాడు పిచ్చి సన్యాసి...వూరుకోండి, తప్పకుండా వొస్తాడు. మనల్ని విడిచిపెట్టిపోతాడని కలలోగూడా అనుకోవద్దు."

"ఊరుకోక చేసేదేముంది. అంతా చెయ్యిజారి పోయినతరువాత మౌనం అవలంబించడంకంటే చేయగలిగిందేమీ లేదు."

నాయకునిభార్య అన్నమాటలు అబద్ధంకాలేదు. నాలుగోనాటి కల్లా ఉదయుడు యాభైమంది కోయగుంపుతోనూ గ్రామం ప్రవేశించాడు.

ఉదయుని రాక చూచిన కోయలు అతన్ని చంపలేదు. చివరికి అతని దాపులోకి పోవటానికికూడా భయపడ్డారు. అతని అట్టహాసంచూచి వాళ్ళు మ్రాన్పడిపొయ్యారు. ఆయిదారు కంచరగాడిదలమీద ఉదయుడు ధనం, సొమ్ములు, బంగారం తెచ్చాడని కాసేపటికల్లా వాళ్ళు తెలుసుకున్నారు.

"మీరంతా నన్ను ఈ నాలుగురోజులు దుయ్యబట్టివుంటారని నాకు తెలుసు. ఆమాత్రం ఈసడింపులనైనా మీనుండి పొందలేకపోతే నే నీ కార్యం చేసివుండేవాణ్ని కాదు. మీదృష్టిలో "మంచి" వాడుగా చెలామణీ అవుతున్నంతకాలం నేను పట్టి చవటనే నన్నమాట. తమకు తెలియని విషయాలు తెలిసినవాడు చెప్పినప్పుడు వాడు "దుర్మార్గుడు" అనటం సహజమే లోకానికి. సరే! ఈ విజయయాత్రా విశేషాలు మీకు తీరిగ్గా మీ బిడ్డలు చెబుతారు. నేను రచించిన ప్రణాళికకు ఇది నాందీ ప్రస్తావనలాంటిది. ఇందులో నాగొప్పతన మేమీలేదు. ఈ మీబిడ్డలంతా మనస్ఫూర్తిగా నాతో సహకరించకపోతే నేనేమీ చెయ్యలేను. నేను కేవలం నిమిత్తమాత్రుణ్ణి. నాప్రయత్నాల జయాపజయాలకు కారణం నేను కాదు. మీ పుత్రులు చాలా ధైర్యంతో, సాహసంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకుగాను బహుమతిగా, ఈతొలియాత్రలో లభించిన సంపద మొత్తం వారికిస్తున్నాను. చిల్లిగవ్వకూడా నా కక్కర్లేదు. ఇనుమడించిన వుత్సాహంతో ఇకముందుగూడా వారు నాకు తమ సహకార సానుభూతుల నిస్తారని ఆశిస్తున్నాను" అంటూ చిన్న ఉపన్యాసమిచ్చాడు. అంబులు, బల్లాలు ధరించి నిలబడియున్న కోయ యువకులు ఉదయునికి జయజయధ్వానాలు చేశారు. మరికొంతమంది యువకులు ఉదయుని నేర్పరితనాన్ని చాకచక్యాన్ని అభినందించిన తరువాత కొల్లగొట్టి తెచ్చినడబ్బును పంచుకొని యిళ్ళకు వెళ్ళిపొయ్యారు.

* * * *

ఉదయుని గురించి కొంతకాలంవరకూ కోయపల్లెలు విచిత్రంగా చెప్పుకొన్నాయి. అతన్ని — కనపడితే చంపాలని తీర్మానాలు చేసుకొన్నవారు పూర్తిగా ఆ ఉద్దేశ్యాల్ని తుడిచేసుకొన్నారు. తమతమ బిడ్డలు, ఉదయుని వెంటవెళ్ళి తెచ్చిపోసిన డబ్బు వాళ్ళను మార్చివేసింది. అతనిమీద లోగడ

వున్న కోపంస్థానంలో గౌరవం గొప్పదనం నిలబడివున్నాయి. ఇప్పుడ
వాళ్లు ఉదయుని అమితంగా గౌరవించసాగారు.

ఉదయుడు ఈ అవకాశాన్ని జారవిడుచుకోలేదు. గ్రామంలో
మిగతా యువకుల్నిగూడా సమావేశపరచి వారికి కర్ర, కత్తిసాము, బా
విద్య, పోరాడవలసిన విధానాలు నేర్పిస్తున్నాడు. ప్రతిరోజు సాయ
త్రం వాళ్ళందరకూ ప్రపంచాన్ని గురించీ, డబ్బును గురించీ సంఘం న
వడినిగురించీ బోధించసాగాడు.

"ప్రపంచం చాలా పెద్దది. దాని పరిధులు మహావిశాలం. వి
కంటికి ఈ నాలుగు పల్లెలు, బెత్తెడు అడవి, చుట్టు ప్రక్కలవుండే ప
పదిహేను పెద్దగ్రామాలూతప్ప ప్రపంచం వుండదు. మనకంటే వున్నె
గానూ, సుఖంగానూ బ్రతుకుతున్నవాళ్ళు లోకంలో చాలామం
వున్నారు. అయితే వాళ్లు మనంచేస్తున్న శ్రమలో నూరోవంతు గూడ
చెయ్యటల్లేదనే విషయం మరిచిపోగూడదు. తక్కువశ్రమతో ఎక్కు
లాభాలు తీయటం వాళ్ళకు తెలుసు. మనంగూడా ప్రయత్నిస్తే ఆస్థి
రాగలమని గట్టిగా నమ్ముతున్నాను. నిజంగా మనం బ్రతుకుతున్నది వో
బ్రతుకేగాదు. నాగరీక ప్రదేశాల్లో కుక్కలు పందులు మనకంటే ఘనం
జీవిస్తున్నాయన్నా మనం ఆశ్చర్యపడటం అనవసరం. ఇదంతా ఎట్లా జరు
తుందంటారా? డబ్బు. డబ్బు ప్రధానం. డబ్బున్న మానవుడు ఎం
గొప్పగానైనా బ్రతకొచ్చు. అతనికి ప్రపంచమే పదదళితమయిపోతుం
ప్రపంచాన్ని ఏమి చెయ్యటానికైనా అతను సమర్థుడు. మనం దరిద్రంల
వున్నంతకాలం—ఇంతకంటే విశాలంగా బతకలేము. కనక ప్రధానం
డబ్బు సంపాదించాలి. నువ్వు ఏఏ పద్ధతులుగా డబ్బు సంపాదించావనే
ప్రశ్న కానేకాదు. నువ్వెంత సంపాదించావనేదే అవసరం. నీదగ్గరవున
డబ్బునుబట్టి నీకు గౌరవం, హోదాల మోతాదులు పెరుగుతుంటాయి
అవకాశంవుంటే ప్రతివాడు గొప్పవాడుకావొచ్చు. అయితే లోకంల
వుండే అసమర్థులంతా అవకాశాల్లేకే అట్లా అయ్యారని కాదు. కాని చా
మందిపట్ల ఈ సూత్రం అన్వయిస్తుంది. మీరందరూ నాతో సహకరి
మంటే నా రెండో దండయాత్రను కొద్దిరోజుల్లోనే ప్రారంభిస్తాను.

ల అభిప్రాయాలేమిటో చెప్పండి" అన్నాడు ఉదయుడు ఒకనాటి
హావేశంలో.

సభికులంతా అతని యాత్రకు తమ సహకారం ఖచ్చితంగా వుంటుందని
నేకవిధాల తెలియపరిచారు. వాళ్లకు తామేదో విచిత్రలోకంలోకి
బోతున్నట్లుగా వుంది. తొలిసారి దోపిడీవల్ల చాలా డబ్బు వొచ్చింది.
సారి అంతకంటే పెద్దదే ప్రారంభించటం నిజం. అంత పెద్దమొత్తమూ...
ళ్ళ ఇష్టానుసారంగా ధనరాసుల్ని వూహించుకొన్నారు. క్రమక్రమేణా
మూ భాగ్యవంతులు కావొచ్చు. ఇతరచోట్ల దేవతలకుమల్లే బ్రతుకు
న్న ప్రజలకుమల్లే నే తామూ బ్రతకవొచ్చు. ఎంతకాలం ఈ గుడిసెల్లో
విదుంపలూ, కాయగూరలూ తింటూ జీవించటం ? నాలుగైదు దండయా
ల తదనంతరం, పోగుపడిన డబ్బుతో, కొత్త మంచిపట్టణం చూసుకొని
యిగా కాలం గడపవొచ్చు. ఆతరువాత ఉదయుడి మాట వినకపోయినా
ందిలేదు. కాకపోతే నాలుగురోజులపాటు అనుభవాన్ని పుంజుకొని
యుడితో వేరయి సొంతంగా ఉదయుడికింద చేసిన పనే చేసుకొంటుంటే
పోతుంది.

ఈ విధంగా రకరకాలుగా చాలామంది అనుకొన్నారు. పైకిమాత్రం
పూర్ణ సహకారమిస్తామని ప్రమాణాలు చేశారు చాలామంది కోయలు.

ఈ రెండవ దండయాత్ర సందర్భంగా నాయకుడు చెప్పుకోదగ్గంతగా
ంకుశు అభ్యంతరపెట్టలేదు. క్రమక్రమేణ ఉదయుని మాటల్లో అతనికి
్వాసం కుదరసాగింది. నిజం ఆలోచిస్తే ఎంతకాలం తామిట్లా నాగరికతా
ంచానికి దూరంగా విసిరివేయబడివుంటారు? పట్టణాలలో వున్నవారి
ాలతో పోలిస్తే తమ దెంత అధమతరగతి బతుకో అర్థమవుతుంది. నూ
్ల నీచంగా జీవించటంకంటే పదిఘడియలు పచ్చపచ్చగా జీవించటమే
ునిపిస్తుంది. ఏది ఏమయినప్పటికీ ఇప్పుడు తను చేయగలిగిందేమీలేదు.
యుని పోకుండా అడ్డుపెట్టటం వృథాప్రయాస. అది ఫలించని ప్రయ
ని ఇదివరకే తేలిపోయింది. ఇప్పుడు తను మౌనంగావుంటే జరిగే
లో ప్రోత్సాహమిచ్చినా అదే జరుగుతుంది. కాకపోతే ఒకటి. వూరు
టే మనస్సు చిన్నబుచ్చుకుంటాడు ఉదయుడు. ప్రోత్సాహమిస్తే
ోషిస్తాడు. ఇంతటి కార్యభారాన్ని నిర్వహించబోతున్నవాణ్ణి నిరు

త్సాహంతో పంపటం తనకుమాత్ర మేమంత క్షేమంగనుక. శుభంగా దీవిం
పంపితే తీరిపోతుంది. ఉదయుడుకూడా సంతోషిస్తాడు.

ఈ అభిప్రాయంతోనే నాయకుడు దండయాత్రకు పోబొయ్యేముం
తనకు నమస్కరింపవొచ్చిన ఉదయుడితో అన్నాడు,

"నాయనా! నీపట్టుదల నాకు చాలా సంతోషాన్నిస్తోంది. న
మాట పెడచెవిని పెట్టావనే కోపం నాకు లేదు. నువ్వేదయితే వుత్తమమ
భావించావో దానికోసం ఎవరినీ లెఖ్కచెయ్యకపోవటాన్ని నే నభినం
స్తున్నాను. మనిషిక్కావలసింది ముఖ్యంగా యిదే! పరబుద్ధితో గాకుండ
స్వబుద్ధితో ఆలోచించటం. నీ ద్వితీయయాత్ర సఫలం కావాలని దుర్గ
దేవిని ప్రార్థిస్తున్నాను."

తండ్రి మాటలకు ఉదయుడు ఆశ్చర్యపడలేదు. అతనట్లా అంట
డని ముందుగానే వూహించాడు. చిన్ననవ్వు నవ్వి, వందమంది సాయు
దళంతో వెళ్ళిపొయ్యాడు ఉదయుడు.

* * * *

ఈసారి తూర్పుముఖంగా దళం ప్రయాణమైంది. రెండామడ
దూరంగల అరణ్యాన్ని సాయంత్రానికల్లా దాటారు. అరణ్యపు టొడ్డు
మకాం వేశాడు.

ఉదయుడు ఇదివరకే కొంతమంది వేగువాళ్ళను తయారుచేశాడ
వాళ్లు మారువేషాలతో గ్రామాలలోకి పోయి డబ్బుగలవాళ్ళ యిళ్ళన
వాటిని దోచటానికి తగిన హంగుల్ని గుర్తుపెట్టుకొని దళానికి అందచేస్తార
ఈ గుర్తులప్రకారం చూసుకొంటూ దళం దాడిని ప్రారంభిస్తుంది.

వీళ్ళు దిగిన ప్రదేశానికి రెండుక్రోసులదూరంలో షుమారైన గ్రామ
వుంది. ఈరాత్రి ఆ గ్రామంమీద దండెత్తాలి. వేగువాళ్ళు అవసర
యిన భోగట్టాను అందజేశారు. అర్ధరాత్రప్పుడు దళం బయలుదేరింద
అప్పటికి గ్రామస్తులంతా మంచినిద్రలోవున్నారు. ఇటువంటి విపత్తు సం
విస్తుందని వాళ్లు కలలోగూడా అనుకొనివుండరు. మనం ఏనాడూ వ
హించనివి అనేకం ప్రపంచంలో జరుగుతుంటాయి. వాటికి బాధ్యు
ఎవరూ కాదు. కాలం.

ఈ పిడుగుపాటు కా ప్రజలు దద్దరిల్లిపోయారు. ఏమిచెయ్యటానికీ ళ్ళకు తోచలేదు. ముందుగా తెలిస్తే జాగ్రత్తపడివుండగలిగేవాళ్ళు. నీ ఇది హఠాత్సంఘటన. కోయలు వేగులద్వారా తెలుసుకొన్న భోగ తో దాడి ప్రారంభించారు. మేడలు, మిద్దెలు, దోచుకొన్నారు. రుతిరిగినవాళ్ళను చావబాదారు, కొంతమందిని చంపారు. చేతికిచిక్కిన ంవైనవాటిని దోచి, తీసుకురావటానికి అనువుగానివాటిని నిరుపయోగ య్యేట్లు ధ్వంసంచేశారు. ప్రజల హాహారవాలకు అంతులేదు. పిల్లలు, సలివాళ్లు, స్త్రీలు దుఃఖంతో చీకటిని ప్రతిధ్వనింపచేస్తున్నారు. ఈవి గా తెల్లవారుఝాముదాకా దోపిడి జరిగింది. కాగడాల సాయంతో ుభటులకుమల్లే తిరుగుతున్న కోయవాళ్లకంటబడటానికిఎవరికీగుండెలులేవు. తా ప్రాణాలు దక్కించుకొన్నారు. బతికితే బలుసాకు తినొచ్చు. నీ డబ్బుకోసం ప్రాణాలను పోగొట్టుకోవట మేమిటి? మనిషి డబ్బును పాదిస్తాడు. కానీ డబ్బు మనిషిని సంపాదించలేదు. ఈ సిద్ధాంతం తవరకూ నిజం అనే విషయం వివాదాస్పదం. మనిషి డబ్బును సంపాదించిన ట అక్షరాలా నిజం. కానీ డబ్బు మనిషిచేత సృష్టింపబడ్డ దయినప్ప మానవుణ్ని బానిసగా చేసుకొంది తనకు. డబ్బులేని మనిషి నిప్పు ాలేని యంత్రంవంటివాడు. ఏది ఏమయినప్పటికీ గ్రామస్థులు మాత్రం యులను చెప్పుకోతగ్గంత ప్రతిఘటించలేదు.

ఈ రెండవదాడిలో ఉదయుడు అపారంగా ధనం సంపాదించాడు. ్రిమస్తులకు సంబంధించిన గుర్రాలు పదిదాకా కాజేశారు. వాటిమీద ంతడబ్బు, మరికొంత చిన్నచిన్న మూటలరూపంలో కోయలు మోసు ంటూ పొద్దుపొడిచే లోపుగానే గ్రామాన్ని విడిచిపెట్టారు.

ఉదయుని ఈ యాత్రగూడా విజయవంతం కావటం చూచి మిగిలిన యులు హర్షించినవారయినారు. మొదటినుండీ తాముగూడా ఉదయుని బాటే వున్నట్లయితే, ఈ రెండు దోపిడీలతాలూకుడబ్బులో భాగం చుకోగలిగి వుండేవాళ్ళు తాము గూడా. రానున్న అవకాశాన్ని జార సుచుకోగూడదు. అథవా అవకాశమనేది లేకపొయ్యే పక్షంలో, తమం తామే కలుగచేసుకోవటం చాలాఅవసరం.

ఈసారి దొరికిన డబ్బులో కొంతమాత్రమే దళానికి పంచి పెట్టి, గతాది ప్రత్యేకించాడు.

"మీరేమీ సందేహపడనవసరం లేదు. ఇప్పుడు ప్రత్యేకించబడిన ఈ మొత్తం మన సమిష్టి రక్షణకుగాను వినియోగింపబడుతుంది. ఇప్పటికి మనం జరిపిన ఈ రెండు దాడులూ, ప్రయోగసాదృశ్యాలు మాత్రమే. ఇక ముందు ముందు, పెద్దపెట్టున ఈ పరిశ్రమ కొనసాగించాలని నా అభిప్రాయం. అందుకుగాను, మనకిప్పుడున్న, అంగబలమేమి, ఆయుధ బలమేమి చాలదు. దీన్నింకా పెంచి, బలవత్తరంగా పునర్నిర్మించాలి. ఆ కార్యక్రమం కుంటు బడకుండా సాగటంకోసరం ఈ డబ్బు వినియోగపడుతుంది. మీ మీ అభి ప్రాయాలేమిటో చెప్పండి. మీరంతా అంగీకరించని పక్షంలో మానుకోవ టానికి నా అభ్యంతర మేమీ లేదు" అన్నాడు ఉదయుడు.

ఆ ప్రణాళిక చాలా బాగావున్నదనీ అట్లా చెయ్యటం తమకూ ఇష్టమే ననీ ఏకగ్రీవంగా కోయలు అంగీకరించారు. అతనిదళంలో చేరినవాళ్ళ సంఖ్య కూడా ఎక్కువయింది. వాళ్ళను కొన్ని ఉపదళాలుగా విభాగించాడు ఉద యుడు. ఉన్నవాళ్ళలో నైపుణ్యంగలవాళ్ళని యేరి మిగతావారికి యుద్ధ విద్య నేర్పటానికి ఏర్పాటుచేశాడు. వాళ్ళల్లోనే ప్రధాన సేనానాయకులు, సేనానాయకులు, ఉపనాయకులుగా ఎన్నికలు జరిపాడు. తను చెప్పిన పనల్లా ప్రధాన సేనానాయకుడు సేనానాయకులకు అందచేస్తాడు. వాళ్లు ఉపనాయకులకూ, వాళ్లు దళానికీ చేరుస్తారు.

ఈ సందర్భంలోనే ఒక విశాలమైన భవనం కట్టడం జరిగింది. అది ప్రధానకార్యాలయం. ఇక్కడే ఉదయుని నివాసం. ప్రధాన సేనా నాయకుడూ, ఉదయుడూ ఏ ఆజ్ఞ సైన్యానికి చేరవేసినా ఇక్కడనుండే. పేరుకు ఇంతమంది నాయకులున్నారన్నమాటే గానీ, కార్యక్రమమంతా ఉదయుడే స్వయంగా చూసుకొంటూంటాడు. అతనికి తెలియకుండా ఆ పల్లెలో చీమ చిటుక్కుమనటానకి వీల్లేదు.

ఇప్పుడు దోపిడీలకు ఉదయుడు పోవడంలేదు. సేనానాయకుల ఆధ్వర్యాన దళాలు స్వయంగా వెళ్ళి వొస్తున్నవి. దేశపటాన్ని ముందు పెట్టు కొని, ఏయే దళాలు ఏయే ప్రాంతాలమీదికి వెళ్ళాలో, ఎప్పుడు బయలు దేరాలో, ఎట్లా బయలుదేరాలో గూడా అతనే నిర్ణయిస్తుంటాడు. మిగతా వాళ్ళు చేయవలసిందల్లా ఉదయుని ఆజ్ఞలు, తు. చ. తప్పకుండా ఆచ రించటం.

రోజు రోజుకూ ధనం విపరీతంగా పోగవుతున్నది. సైనికులుకూడా
ధికంగానే చేరుతున్నారు. ఎక్కువడబ్బు ముట్టచెబుతామనే మిషమీద
పక్కదేశంనుండి యిద్దరు ఆయుధ శిల్పులనీ, యిద్దరు యుద్ధకార్య నిపుణులనీ
లిపించాడు ఉదయుడు. నవీన పద్ధతులమీద సైన్యం తరిఫీదవుతోంది.
తన ఆయుధాలను వుపయోగిస్తున్నారు దాడుల్లో. ఉదయుని ప్రణాళిక
రోజు రోజుకూ విస్తరిల్లసాగింది.

*            *            *            *

ప్రారంభంలో అరణ్యానికి చుట్టుపట్ల గ్రామాలే దాడికి గురియవుతున్న
టికీ, రాను రాను దూర ప్రదేశాలకుగూడా ఈ మారి ప్రాకుతున్నది. ఏ
క్షణాన, ఏ మూలనుంచి దళాలు దాడి ప్రారంభిస్తాయో ఎవరికీ తెలియదు.
ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని జీవిస్తున్నారు. దేశంమొత్తం కాకపో
యినా చాలా భాగం దీని బెంగకు సంక్షుభితమయిపోయింది. పంటలన్నీ
నాశనంచెయ్యాబడుతున్నాయి. ఆస్తులు దోచుకోబడుతున్నాయి. గృహ
దహనాలు, హత్యలు, రక్తప్రవాహాలు—సాధారణమానవ జీవనం మృగ్య
మయిపోయింది.

ప్రజలందరూ ఉదయుణ్ణి రాక్షసుణ్ణిగా తయారుచేసి, ఉన్నవీ
లేనివీ కలిపి కథలుగా చెప్పుకోసాగారు. ఆతను పూర్వజన్మలో రాక్షసుడనీ,
దేదో కొంత పుణ్యంవల్ల ఈ జన్మలో మానవుడుగా పుట్టినప్పటికీ, గత జన్మ
తాలూకు రాక్షస వాసనలు వొదలకపోవటంవల్లనే ఇట్లా చేస్తున్నాడనే
వదంతులు దేశంమీద బయలుదేరినయ్. మహా హంతకుడు, దొంగ, క్రూ
రుడు, నీచుడు, యముడు—ఇవీ ఉదయుణ్ణిగురించి ప్రజల్లోవున్న భావాలు.

దాడుల ప్రమాదం రోజు రోజుకూ పెరగడంతో జీవించటం దుర్భర
మయి ప్రజలందరూ కలిసి రాజుతో మొరపెట్టుకో సమకట్టారు. ఆ సమ
యంలో చంద్రనగరాన్ని విజయసింహుడు పరిపాలిస్తున్నాడు. అతని తాత
తండ్రులనుంచీగూడా ఆ రాజ్యప్రజలను కన్నబిడ్డలవలె చూసుకొంటున్నారు.
వారు ధర్మాత్ములు. భూతదయాపరులు. దైవభీతిగలవారు. రాజ్యకాంక్ష
అన్నా యుద్ధమన్నా ఏవగించుకొనే తరగతివారు. వారి పాలనలో ప్రజలు
పూడుపువ్వులు ఆరుకాయలుగా జీవించారు; పెద్ద ప్రభువులకాలం అంతరిం

బింది. విజయసింహుడు రాజ్యానికొచ్చి అయిదారు సంవత్సరాలే అయింది
నేటికాలానికి ఇతని పాలనలో ఈ బెట్టిదం చుట్టుముట్టింది.

విజయసింహుడు కొందరివల్ల, ఉదయుని వార్తలను లోగడవిన్నాడు
తగిన ఏర్పాట్లు చెయ్యమని మంత్రిని హెచ్చరించాడుకూడాను. అయితే
మంత్రిచేసిన రక్షణలు ఆట్టే ఫలించలేదు.

"మహాప్రభూ, బ్రతకలేకుండావున్నా మీ రాజ్యంలో. తరతరా
నుంచీ మీ రెక్కలక్రింద చల్లగా బ్రతుకుతున్న మాకు, నేటికాలాని
మహామారి దాపరించింది. మీరు దీనికి తగిన ఏర్పాట్లు చేయాలి. ఏ క్షణా
మా ప్రాణాలు కోల్పోవలసివస్తుందో మాకే తెలియదు. ఇళ్ళు, పొలాలు
డబ్బు, భార్య, బిడ్డలు సర్వమూ ఆ దళాల ధాటికి ఆహుతైపోవటం జరుగ
తూంది. దేవరవారు తగిన చర్యలు తక్షణమే తీసుకొంటామంటే వుండగల
గుతాం. లేనిపక్షంలో మరొక సురక్షిత రాజ్యానికి వెళ్ళిపోతాం—చిత్తగి
చండి" అన్నారు ప్రజలు.

రాజు కోపంతో వొణికిపొయ్యాడు. తన ప్రజలు పడుతున్న బా
లకు అతని హృదయం కుత కుత వుడికిపోయింది. ముచ్చెమటలు పోసినయ్
ప్రజలకు అభయమిచ్చి పంపి, ప్రధానమంత్రిని కటువుగా ఆజ్ఞాపించాడ

"చాళుక్యరాజవంశ చరిత్రలో ఇది మాయనిమచ్చగా మేము భా
స్తున్నాము. వేలకొద్దీ వేతనాలు తింటున్న మహామంత్రులు, సేనాధిపతుల
సైన్యము మనకున్నారే. ఒక చిన్న దొంగలముఠాను—అందులో అన
గరికజాతికి సంబంధించిన కోయగుంపును పట్టుకోలేకపోవటం: మేము చాల
అవమానంగా తలుస్తున్నాము. ప్రజల క్షేమాక్షేమాలను విచారించని ప్రభు
త్వం-ఆ ప్రజలను పాలించే హక్కుని కోల్పోతుందని మీకు మేము కొత్త
చెప్పనవసరం వుండదనుకొంటాను—వారం రోజులలో పరిస్థితులను అదు
లోకి తీసుకురాలేకపోతే ప్రభుత్వయంత్రాన్ని మార్చవలసి వుంటుంది....
ఇంతటితో యీనాటిసభ ముగిసింది. వెళ్ళండి" అని ఘూర్ణిలుతో అం
పురానికి వెళ్లాడు విజసింహుడు. సభ నిశ్శబ్దంగా ముగిసిపోయింది.

* * *

మహామంత్రి ఆజ్ఞానుసారంగా బయలుదేరిన సైనికులు ప్రచ్ఛన్న వే
మధరించి దోపిడీలు జరిగిన ప్రదేశాలలోనూ, జరుగనున్నవనే అనుమా

ల ప్రదేశాలలోనూ పర్యటిస్తున్నారు. ఉదయుడు తెలివితక్కువవాడేం ాడు. ఇతనితాలూకు మనుషులు కొందరు విజయసింహుని ఆస్థానంలో న్నారు. మంత్రి తీసుకోదలచిన కార్యక్రమం విని తన సైన్యాలను తర ంచుకొని దగ్గరలోవున్న కొండల్లోకి వెళ్లిపొయ్యాడు. విజయసింహుని న్యం భోగట్టాలు తీసుకుంటూ పల్లెలు చేరేటప్పటికి అవి బావురుమంటు న్నాయి. వృద్ధులు, స్త్రీలు, పిల్లలు మినహా అక్కడ ఎవ్వరూలేరు. విజయ ంహుని సైనికులు ఆ వున్న వాళ్లను ఘోరంగాకొట్టారు. మొదట ఎవ్వరూ దయుని ఉనికి విషయం చెప్పనిమాట నిజం. కానీ ఆ దెబ్బలబాధ భరించ క ఉన్నగుట్టు కాస్తా వెల్లడించారు.

ఇప్పటికి పరిస్థితి కొంత అదుపులోకి వొచ్చిందని చెప్పుకోవచ్చు. దయుని నివాసస్థలం ఎక్కడో స్పష్టంగా తెలిసిపోయింది. ఇక మిగిలిం ల్లా అతన్ని పట్టుకోవటం. ఈపట్టుకోవటం ఈ కొద్దిసైన్యంవల్లకాదు. ాజధానినుండి మరికొంత అదనపుబలాలు రావాలి. అయితే ఈలోపుగా దయుడు ఇక్కడినుండి పారిపొయ్యే అవకాశం లేకపోలేదు. అంచేత ందరు సైనికులు ఇక్కడేవుండి, ఉదయుడు ఎటూపోకుండా చూడటానికీ, రి కొంతమంది ఈ విషయాన్ని రాజధానికి తెలియచెయ్యటానికీ ఏర్పాట్లు ిగాయి.

“మనమేదో గోటితో గిల్లివేస్తే తీరిపోతుం దనుకొన్నాము. కానీ ొడ్డళ్ళ అవసరందాకా వొచ్చింది. ఇప్పటికీ పరిస్థితులు చెయిదాటిపోనం ుకు మనం సంతోషించాలి. కావలసినదానికంటె ఎక్కువసైన్యమే పంపిం ండి” అన్నాడు విజయసింహుడు భటులు చెప్పిన వార్తలను విన్నతరవాత.

ఈ అదనపు సైన్యం కోయపల్లెలను చేరేటప్పటికి అక్కడ బూడిద ాసులుతప్ప మరేమీలేవు. ఉదయుడు పారిపోకుండా చూడటానికని ్రత్యేకించబడిన సైనికుల తలలు శూలాలకుగుచ్చి పల్లెమధ్యలో వున్నయ్. ం చెయ్యాలో ఎట్లా చెయ్యాలో ఈ సైన్యానికేమీ పాలుపోలేదు. కొండ లో యుద్ధంచెయ్యటం విజయసింహుని సైన్యాలకు అలవాటులేదు. ఈ ొండలనిండా చెట్లు, చేమలు, పొదలమయం. దాదాపు మూడుక్రోసుల ారంవరకూ వ్యాపించి వున్నయ్. ఈ విషయమంతా లేఖద్వారా రాజ ానికి తెలియజేయబడింది.

విజయసింహుడు మండిపడ్డాడు.

"సైన్యం ఇంత అసమర్థంగా వుంటుందని నేను వూహించలేదు. కొండజాతి వేధవను పట్టుకోవటానికి ఇన్ని ప్రయాసలు చందరినగరరాజులు పడుతున్నారని తెలిసిన తరువాత ఏ ప్రక్కదేశపురాజయినా సులభంగా మన రాజ్యాన్ని జయిస్తాడనిపిస్తోంది. ప్రధాన సేనానాయకుడు ఈ కార్యక్రమాన్ని నడిపించాలి. లేకపోతే కఠినంగా శిక్షింపబడతాడని చెప్పటానికి విచారిస్తున్నాను" అన్నాడు విజయసింహుడు.

ఆసమయంలోనే రివ్వుమని నొక బాణంవచ్చి విజయసింహుని పాదాల ముందు పడింది. ఆ బాణం చివర ఒక వుత్తరంవుంది. ఎక్కడనుంచి వొచ్చిందో ఎవరికీ తెలియలేదు. విజయసింహుడు చీటీ విప్పి చూశాడు. దాన్ని చదువుకున్నకొద్దీ అతని ముఖం నిప్పులు కక్కసాగింది. చెమటతో శరీరం తడిసిపోయింది. కోపంపట్టలేక వొణికిపోతున్నాడు.

సభంతా దిగ్భ్రమలో మునిగింది. బొమ్మల్లా చలనరహితంగా రాజుగారివేపు చూస్తున్నారు.

"ప్రమాదం అతి సామీప్యంలోవుంది. మనం అగ్నిని వొళ్ళోపెట్టుకొని దాన్ని ఆర్పాలని చూస్తున్నాము. ఉదయుడి తాలూకు మనుష్యులు కొందరు ఈ సభలోవున్నారు—మంత్రీ, నీ బుద్ధి కుశలతను వుపయోగించి ఆ ద్రోహుల్ని వెదికించు" అన్నాడు విజయసింహుడు తడబడుతూ. గొంతు పొడారిపోయి మాటలు సరిగ్గా రావట్లేదు.

ఇదెట్లా సాధ్యమా అని మంత్రిగారు ఆలోచిస్తున్నారు. సరిగ్గా ఆ సమయానికే కోట ఉత్తరపువేపున పెద్ద గోలరేగింది. సభంతా పోటెత్తిన సముద్రంలా అల్లకల్లోలమయింది.

నాలుగు నిమిషాలకల్లా భటులు పరుగెత్తుకుంటూ వచ్చి జరిగిన విపత్తు విన్నవించారు. అందరూ నిర్విణ్ణులయిపొయ్యారు.

విజయసింహుడు కొంచెంసేపు తలవొంచుకొని, ఆలోచించి, తరువాత దీర్ఘంగా నిశ్వసించాడు.

"ఇతను సాధారణ కోయవాడుకాదు. కోయలలో ఇంతటి చాకచక్యం గలవాళ్ళు పుట్టటం అసంభవం. మంత్రీ! విజయసింహుని ప్రభుత్వం ఇంత అసమర్థమైనదని పొరుగు రాజులకు తెలిస్తే ఎంత నగుబాటయిన పని! ఎంత సిగ్గుచేటు! ధనాగారాన్ని ఏ రోజున దోచుకున్నారో—ఇంత్రకితం

వరకూ మనకు తెలియదు. కోశానికి కాపలాగావున్న భటులవేషంలోవొచ్చి ఇంతమంది కళ్ళలో దుమ్ముకొట్టడం మాటలతో పనికాదు. ఇవ్వాళ కోశ మయింది. రేపు అంతఃపురం అవుతుంది. ఇంత బలగం వుండి ఎందుకూ? తగ లెయ్యటానికి తప్ప—

“పదిమాట లనటం అనవసరం. ఈ క్షణంనుండే కావలివాళ్ళను కట్టుదిట్టంచెయ్యండి. బైటనుండి ఒక్క పురుగు లోపలకు రావటానికివీల్లేదు. నాలుగు రోజులలో ఉదయునిమీదికి దండెత్తి పట్టి బంధించండి.”

సభ ముగిసింది. అందరూ ఉదయుని చాకచక్యానికి, సాహసానికి, ఆశ్చర్యపోయినారు. ఇటువంటి విచిత్రాలు చేసేవాడి రూపం ఏ విధంగా వుంటుందో చూడాలనే తహతహ అందరిలోనూ పుష్కలంగావుంది. ఉక్కు కవచంలాంటి కోటలోకి, కావలివాళ్ళను మరిపించి ప్రవేశించటమేగాక, ధన కోశాన్ని ఎవరికీ తెలియకుండా, కనీసం ఎప్పుడోకూడా తెలీకుండా, దోపిడిచేసినవాడు–షోనీ చేయించినవాడు—సామాన్యుడు ఎట్లా అవుతాడు?

* * * *

మనమెన్ని గొడవలుపడ్డా బుర్రగలవాడు బుర్రగలవాడే! ఒకప్పుడు కాకపోయినా మరొకప్పుడయినా ఇది అందరూ వొప్పుకోవలసిన సత్యం.

మంత్రిగారు స్వయంగా వెళ్ళి ఉదయుణ్ని పట్టుకొచ్చారనే వార్త క్షణంలో పట్టణమంతా ప్రాకింది. వేలకొద్దీ జనంతో సభాభవనం క్రిక్కిరిసి పోయింది. మంత్రులు, సామంతులు, సేనాధిపతులు ఉచితాసనాలమీద కూచున్నారు. ప్రజల మొఖాలమీద ఆతృత కనిపిస్తోంది. ఇన్ని దోపిళ్లు హత్యలు, రక్తపాతాలు జరిపినవాడు ఎట్లా వుంటాడు?

కాసేపటికల్లా ఇరవై సంవత్సరాల యువకుణ్ని సంకెళ్ళు తగిలించి, నాలుగువైపులా రక్షకభటులు విచ్చుకత్తులతో పహారాఇస్తుండగా సభలోకి ప్రవేశపెట్టారు. అతన్ని చూడగానే అందరూ నిశ్చేష్టులయిపొయ్యారు. ఇంతకాలమూ తమను ముప్పతిప్పలుపెడుతూవున్నది ఇరవై ఏళ్ళ బొట్టె కాయా? అతని ముఖంలో క్రౌర్యంలేదు; వీరత్వం ప్రస్ఫుటమౌతున్నది.

పచ్చగా, పాతదంతపురంగులాంటి రంగు. మెలితిరిగి, సన్నగా మెరిసిపోతున్న బలమైన కండరాల శరీరం. నూనూగు మీసాలు. భుజాల

మీద పడుతో వుంగరాల జుట్టు. చురుగ్గా, తెల్లగా కళ్ళు. మెడలో నెమలి పూసలు. పెద్ద ఎన్నరొమ్ము ముందుకు వుబికి.

మంత్రిగారు లేచి, సభవంక గర్వంగా చూచి, ఎగతాళిగా, ఉదయునిపైపు నవ్వి గొంతు విప్పాడు.

"మనలను ఇంతకాలం వేధిస్తున్న చీడపురుగు ఇదే! రాజుగారు కఠినంగా ఆజ్ఞాపించిన తరువాత నేనే స్వయంగా వెళ్ళాను. ఇక తెల్లవారి యుద్ధం ప్రారంభమనగా ఈ కుందేలు వంటిళ్లోకి వొచ్చింది. సన్యాసివేషం ధరించి ఆధ్యాత్మిక తత్వాలు పాడినంతమాత్రాన తనను గుర్తించలేరని ఈ తెంపి అభిప్రాయం. విజయసింహుని, ప్రధానమంత్రియొక్క మేధాసంపత్తిని, ఈ ప్రబుద్ధుడు తక్కువ అంచనా వేశాడు. ఫలితం ఇప్పుడనుభవిస్తున్నాడు" అని మంత్రిగారు చిన్న దగ్గుదగ్గి తిరిగి పీఠంమీద కూచున్నాడు.

ఉదయుడు తలవొంచుకొని నిలబడివున్నాడు. అందరూ అతని వయస్సుకూ, చర్యలకూ సరిపోల్చుకొని విస్తుపోతున్నారు.

"ఇతన్ని వెంటనే ఉరితియ్యటం మాకు ఇష్టంలేదు. దేశమంతా తిప్పి ప్రజలచేత వ్రూయించి ఆ తరవాత చంపటం సబబుగా మాకు తోచింది రేపటినుంచే ఈ కోయపురుగును దేశమంతా తిప్పటానికి ఏర్పాట్లు చేయబడ తాయి" అన్నాడు విజయసింహుడు.

ఆ తరవాత ఉదయుణ్ణి తీసికెళ్ళి ఒక మూరుమూలగదిలో బంధించారు ఆ ప్రాంతమంతా చీకటిమయం. పగలే వెలుతురు అంతంతమాత్రం దుర్గంధభూయిష్టం. అంతఃపురపు చెత్తాచెదారమంతా ఆ గది ప్రక్క పోస్తుంటారు. గదిలోకి తెచ్చిన తరవాత భటులు అతనిసంకెళ్ళు విప్ప శారు. ఒక మట్టిపాత్రనిండా నీళ్ళు, మూకుడులో కొంచెం రొట్టె అత కివ్వబడిన ఆహారం. దానితోనే అతను ఉరితియ్యబడే వరకూ గడపాలి అతన్ని లోపలికితోసి, తాళంవేసి, అనుమానంలేకుండా లాగిచూచుకొ మరీ వెళ్లారు భటులు.

* * * *

ఉదయుణ్ణి చూడటానికి ప్రజలందరితో బాటు అంతఃపురాంగన గూడా ఇందాక వొచ్చారు. సభాభిత్తిక నానుకొనియున్న ప్రత్యేక పై

దిలోవుండి ఉదయుణ్ని చూశారు. అతనికి విధింపబడిన శిక్ష విన్నాక
ందరి ప్రాణాలు జాలిపడ్డాయి. అందరిమాటకేం గానీ, చారుమతిమాత్రం
జంగా కళ్ళంట నీళ్లుబెట్టుకొంది. చారుమతి రాజుగారి ఏకైక పుత్రిక.
దహారు సంవత్సరాల ఈడు. స్వయంవరం ప్రకటిద్దామనుకొంటుం
గానే ఈ గొడవొచ్చిపడింది. దీని విషయం అమీ తుమీ తేల్చుకొన్న
రవాత స్వయంవరం సంగతి ఆలోచిద్దామని విషయసింహుడు ప్రస్తుతం
ానికి వాయిదా వేశాడు.

తనచుట్టూవున్నవాళ్ళు ఏమన్నా అనుకొనిపోతారేమోననే భిడియం
ూడా లేకుండా చారుమతి వెక్కి వెక్కి ఏడ్చింది. 'ఎట్లాగైనా అతనికి
ఈ శిక్ష తప్పిపోయేట్లు చూడమ'ని తల్లిని బ్రతిమిలాడింది. భర్తసంగతి
ూర్ణంగా అర్థంచేసుకొన్న ఆ యిల్లాలు, కూతురుకోరికను నెరవేర్చే
ాధ్యత తనమీద వేసుకోలేదు.

ఉదయుణ్ణి చూసినప్పటినుండీ చారుమతిమనస్సు పరిపరివిధాలపో
ాగింది. అంతకుపూర్వం ఆమె ఇటువంటి మనుష్యులను చాలామందిని చూసింది.
యితే వాళ్ళెవరూ ఇంత కొద్ది వయస్సులోనే ఇన్ని ఘనకార్యాలు చెయ్య
దు. నిజానికి ఆ యీడువాళ్ళు సరిగ్గా గుర్రపుస్వారిగూడా చెయ్యలేరు.
ందర్రినగర రాజ్యాన్ని మొత్తం గగ్గోలుపరచటం, పాలనాయంత్రాన్ని
ూడుచెరువులనీళ్ళు తాగించటం—ఏమంత తీసిపోయిన పనులు గనక !

చారుమతి హృదయంలో అతనిరూపం మాటిమాటికీ ప్రతిఫలించ
ాగింది. ఎంత చెరిపివేదామనుకొన్నా ఆ సంపూర్ణ వర్ణచిత్రం ఆమె
నోఫలకంనుండి నిర్గమించటల్లేదు. అతన్ని తిరిగి తిరిగి చూడాలనీ, అతనితో
ాట్లాడాలనీ...సాహసయుతమైన భావాలే ఆమెలో ఉదయించసాగినయ్.

కానీ మార్గం ఏమిటి? అతన్ని ఎక్కడ బంధించారో తెలీదు. తెలి
నా కావలివాళ్ళను తప్పించుకోవటం ఎట్లా? తను రాజుకూతురైనంత
ాత్రాన అర్ధరాత్రిప్పుడు, ఒక ఖైదీని చూడటానికి వాళ్ళు అనుమతిస్తారా?
విధంగానైనా తను ఈరాత్రే అతనితో మాట్లాడాలి. రేపటిమండే అతన్ని
ఊరూరా తిప్పటానికి తీసుకెడతారు. ఆ తరవాత ఈమాత్రం అవకాశం
ూడా దొరకదు. ఏంచేసేట్టు?

చారుమతి ఈసందిగ్ధంలోపడి బుర్రపగలుగొట్టుకొంటోంది. ఎక్కువ
ేపు ఆలోచించకుండానే—అదృష్టవశాత్తూ ఆమెకు చతురిక జ్ఞాపకం వొ

చ్చింది. ఈ జ్ఞాపకం రావటమనేది జరగనిపక్షంలో, చారుమతి తనజన్మలో తిరిగి ఉదయుణ్ని చూడగలిగివుండేదికాదు.

చతురిక అంతఃపురదాసి. కోటనుగురించి దానికి తెలియని రహస్యాలంటూ లేవు. మెల్లిగా ఈ సమయంలో దానిసహాయం అర్థిస్తే పని సానుకూలపడుతుంది...

చారుమతి వూహ తప్పుగాలేదు. ఆమె చాటుకుతీసుకెళ్ళి చెప్పిన మాటలన్నీ విన్నతరవాత చతురిక ఫకాలుమని నవ్వి "పిచ్చితల్లీ, ఆమాత్రం నాకు తెలియదనుకున్నావా? మధ్యాహ్నం ఉదయుణ్ని చూడంగానే మీలో కలిగిన మార్పులు నేను గమనించలేదనుకొన్నావా? నాజీవితంలో ఇటువంటివి వేలకువేలు చూశాను. రెండో కంటివాడికి తెలియకుండా నిన్నా గదిలోకి చేర్చేబాధ్యత నాది. ఆతరవాత మీయిష్టం. అతని యిష్టం—పసిగందు సుమండీ! మీలోవున్న ప్రేమనంతా వొకేసారి చూపించి బెదరగొట్టక సామ్యంగా"...అంటున్నది దాసి.

చారుమతి దొంగ కోపాన్నభినయించి సర్దుకుంది. చతురిక చిన్న దీపకరండాన్ని వెలిగించి బయలుదేరింది. దానివెనుక చారుమతి—ఆ కోటలో ఇన్ని దారులున్నాయనే సంగతి చారుమతికి ఇంతవరకూ తెలియదు. అనేక గదులుదాటి ఇరుకు మెట్లగుండా ప్రయాణించి చివరికి ఆ గదిని చేరుకున్నారు.

ఉదయుడు గదిలో కటకటాలవెనక వొట్టినేలమీద నిద్రపోతున్నాడు. తాళం తీస్తున్న చప్పుడు విని భటులేమోనని వులిక్కిపడి లేచాడు. చతురిక మారుతాళాలతో తీస్తోందనే విషయం ఆ తరవాతగానీ అతనికి తెలియలేదు.

చతురిక రాజకుమారిని పరిచయంచేసి పక్క చీకట్లోకి తప్పుకొంది. యిద్దరూ ఎదురెదురుగా నుంచున్నారు. ఆపేక్షగా చూసుకొంటున్నారు. మధ్యగా దీపం.

"మీ రెందుకొచ్చారో నాకు తెలియదు. కానీ కారణంలేకుండా రారనిమాత్రం తెలుసు. రేపో, ఎల్లుండో వురిస్తంభం ఎక్కనున్న ఒకఖైదీతో రాజకుమార్తె కేటువంటి పనికలిగిందో వూహించడం కష్టంగావుంది" అన్నాడు ఉదయుడు.

"ఏం లేదు. మిమ్మచూడాలనివొచ్చాను" అన్నది చారుమతి అతన్ని చూస్తూనే.

"ఏం గొప్ప నాలో? మీరు చూడదగినంత ఔన్నత్యం ఏమీలేదు, న్నదని మీరు అనుకోవటం తప్పు"

"ఆ సంగతి నాకు తెలీదు. ఏమీ లేకపోయినా వున్నదని భ్రమించట ం నేడే మిమ్మ చూడాలని ప్రేరేపించింది నన్ను"

ఇద్దరూ కాసేపు మౌనంగావున్నారు.

"ఇంక వెళ్ళండి. నిద్రపోవాలి. రేపటినుండీ ఈమాత్రం విశ్రాంతి కూడా వుండకుండా మీ నాన్న గారు నన్ను పూరూరా తిప్పబోతున్నారు" న్నాడు ఉదయుడు.

చారుమతికళ్ళలో నీళ్లుతిరిగినై.

"మిమ్మల్ని అంతటి నీచానికి గురిచెయ్యటం న్యాయంగాదు. మీరు సింది ఘోరమేకావచ్చు. కానీ ఈ వయస్సులో భయంకరమైన అంతటి సాహసాలు చేసిన మీ వీరత్వాన్నన్నా అభినందించవొచ్చునే! మా నాన్న పని ఎందుకు చెయ్యడు?"

"మీకు కనిపించినమంచి—ఆయనకు కనిపించవొద్దూ" అన్నాడు నవ్వి— వెళ్ళండి. ఎవరైనా చూస్తే ప్రమాదిస్తుంది"

"ఏమైనా కానివ్వండి. నిమ్మల్ని విడిచిపోలేకపోతున్నాను" అన్నది.

ఉదయుడు కాసేపు ఆలోచించి మెల్లగానవ్వి "మీరు నన్ను ప్రేమి న్నారా?" అన్నాడు— "ఎందుకంటే ప్రేమలేని వ్యక్తులమీద సాహస రుతమైన అనురాగం, చూపబుద్ధిగాదు"

"అదంతా నాకు తెలియదు. మధ్యాహ్నంనుండి మీ రూపం నాలో లుకుతోంది. మీతో మాట్లాడాలనీ, మిమ్మల్ని చూడాలనీ, మీకు దగ్గ గా కూచుని..." అన్నది సిగ్గుపడి—"ఇదంతా ప్రేమకు లక్షణమయితే కు మీమీద వున్నది ప్రేమే!"

...దూరంనుండి కోళ్లు కూయటం వినిపిస్తోంది.

"అదుగో తెల్లవారటానికి ఇక ఎంతో ఆలస్యంలేదు. వెళ్ళు చారూ! వరనా్న చూస్తే అపాయం" అన్నాడు ఉదయుడు చారుమతి బుగ్గలు మెల్లిగా నిమురుతూ.

"ఊహు. ఏమైనా కానివ్వు. పోను, పోలేను. ఏవో మహత్తర క్తులు నన్నికడనుండి కదలనివ్వటంలేదు" అన్నది చారుమతి. అతని

మెడచుట్టూ చేతులు వలయంచుట్టి "ఇటువంటి రాత్రి వొకటుంటుందని కల లోగూడా అనుకోలేదు. ఎట్లా? ఎట్లాపొయ్యేది ఈ మాధుర్యాన్ని ఒదిలి?"

"తప్పుతుందా చారూ! ఈ మధురం నీ దృష్టిలో ఈ కాసేపే! రేపు ఉదయం నీ మధురంమీద ప్రజలు కాండ్రించి వుయ్యబోతున్నారు. ఆ విషయం మరచిపోబోకు"

"నిన్నా? నీమీదా? వుయ్యటం? ఎట్లా? ఏమిటి?...పోనీ...తెల్ల వారకముందే!—పొండి...ఎట్లైనా సరే! తప్పించుకోండి. మీరు తక్కువ కావటం చూడలేను నేను... వెళ్ళండి...నన్ను...ఎప్పుడూ...మరవకండి... వీలైతే నన్ను...మీ దగ్గరికి...వెళ్ళండి" అన్నది ఏడుస్తో.

"తెలిస్తే మీకు ముప్పుకాదా?"

"కాదు. అయినా ఫర్వాలేదు. మీకోసం నే నది భరిస్తాను"

"చారూ!" అంటూ ఉదయుడు గట్టిగా కౌగిలించుకొని ముద్దుపెట్టు కొన్నాడు...మరుక్షణంలో అతను అదృశ్యం. చారుమతి, చతురిక అతను వెళ్ళినవేపు కాసేపు నిశ్శబ్దంగాచూచి తిరిగి జాగ్రత్తగా తలుపులకు తాళాలు బిగించి తిరుగుముఖంపట్టారు.

* * * *

ఒక గాడిద. దానిచుట్టూ మేళాలు. జనం తండోపతండాలుగా గుమి గూడారు. ఇంతకాలంనుండి తమను హింసిస్తున్న పిశాచి, రాక్షసుడు, యముడు ఈనాడు—ప్రత్యక్షంగా, తమ కళ్ళ ఎదుట, తమచేత పరాభవింప బడనున్నాడు. తమ కసినంతా తీర్చుకోవటానికి వాళ్లు సిద్ధంగా వున్నారు.

ఉదయుణ్ని తీసుకురావటానికి వెళ్ళిన భటులు ఎంతకీ రాలేదు. వాళ్లను పిలుచుకురావటానికి వెళ్ళినవాళ్లూఅంతే! జనంలో కలకలం.కలవరం. ఆందోళన. సందేహం. ఏమైంది. ఎందుకు ఆలస్యం? ఇంకా రాడేం?

అసలు సంగతి తెలిసింది. అంతా గొల్లుమని గోలచేశారు. రాజు ముఖం చిన్నబోయింది. మంత్రి గోటిగాటుకు నెత్తురులేకుండా వున్నాడు.

ఏమయ్యాడు? ఎటుపొయ్యాడు? అందరూ ప్రశ్నించేవారే? జవాబు లేదు. రాత్రి తాళంచేతులు తనతోనే తీసుకెళ్లాడు మంత్రి. ఎవరిని అను మానించేట్టు? ఏమి చేసేట్టు??

"వీడు మానవుడుకాదు. దేవాంతకుడు. వేసిన తాళాలు వేసినట్టుగానే వున్నయ్. లోపల మనిషి మాయమయిపోయాడు...సరే కానివ్వండి. మంత్రీ, సర్వసైన్యాలనూ సిద్ధపరుచు. యీసారి నేనే స్వయంగా వొస్తాను. చావో బ్రతుకో తేలిపోతుంది" అన్నాడు విజయసింహుడు. మంత్రి ఆమోదించాడు. ప్రజలంతా ఆశ్చర్యపోయారు. ఎటువంటి నైపుణ్యం? ఎంతటి బుద్ధిశాలి? అతను ఏంచేస్తేమటుకేం గానీ, నిజంగా ఆ చాకచక్యాన్నిమాత్రం తప్పకుండా అభినందించితీరాలి, అనుకున్నారు ప్రజలు.

కోట రక్షణకుగాను కొద్ది సైన్యంమాత్రం వుంచి మిగిలిన సర్వబలాలతోనూ విజయుడు కొండలదగ్గరికి చేరాడు. కొంతమంది సాయుధులై కొండలమీదికి పురోగమిస్తున్నారు. మంత్రి, రాజు, ప్రధాన సేనాధిపతి ఈ యుద్ధవ్యూహానికి నాయకత్వం వహించి నడుపుతున్నారు. సైన్యం అవిరామంగా బాణాలు ప్రయోగిస్తోంది. కానీ అవి ఉదయుని బలానికి తగులుతున్న ఛాయ లేమీ కనిపించటంలేదు. వాళ్ళు పెద్ద పెద్ద బండలచాటున రక్షణ తీసుకొంటున్నారు. అంతేగాదు, క్రిందివాళ్లు తమమీదికి వుపయోగిస్తున్న ఆయుధాలనే త్రిప్పి క్రిందికి ఉప్రయోగిస్తున్నారు. విజయుని సైన్యం ఏంచేసేట్టు? శత్రువులు ఏ రాయిచాటున వున్నారనీ యుద్ధంచేయటం? అందులో కోయ స్త్రీలు, వృద్ధులు, పైనుండి పెద్దరాళ్ళను దొర్లిస్తున్నారు. వాటి క్రిందపడి అశేషంగా విజయుని సైన్యం మరణిస్తోంది...

ఆ పూటకు యుద్ధం అయిపోయింది. చుట్టూ నెత్తురు మడుగులు. వికలాంగులైన సైనికుల భయంకర ఘోష. కొండమీదినుండి ఇంకా రాళ్లు కిందికి దొర్లుతూనే వున్నయ్. పైవాళ్ళకు గురి అక్కర్లేదు. కిందివాళ్ళకు కావాలి. ఉదయుని సైన్యాలకు వెలుతురుగూడా అనవసరమే మరి ఆ మాటకొస్తే.

మరునాడు యుద్ధంచెయ్యవలసిన విధానాలను రాజు, మంత్రి, సేనాధిపతి చర్చించుకొన్న తరవాత ఎవరి విడిదికి వాళ్ళు వెళ్లారు. రాజుగారి గుడారంచుట్టూ సాయుధ సైనికులు పహరాయిస్తున్నారు. రేపటి యుద్ధ నిర్వహణనుగురించి ఆలోచిస్తూనే రాజుగారు నిద్రపొయ్యారు...కాసేపటికల్లా .........ఎవరో తనను లేపుతున్నట్టుగా తోచి విజయసింహుడు కళ్ళు తెరిచాడు. ఎదురుగా పెద్ద కత్తితీసుకొని ఉదయుడు. 'పహరా జవానులను తప్పించుకొని అస లెట్టా రాగలిగాడు?'

"పెద్దగా అరవకండి. ఇపుడు మీ ప్రాణం నా చేతుల్లోవుంది. మీకె సహాయంగూడా ఎవరూ రారు. వొచ్చేలోపుగానే దాని అవసరం మీకె తీరిపోతుంది. మీ గుడారంచుట్టూవున్న సైనికులు మావాళ్ళు...సరే చూడండీ! ఇందాక నేను మీ సైన్యాన్ని పైనుండి చూశాను. అసంఖ్యాకంగా బండల క్రిందపడి, బాణాలుతగిలి చచ్చారు. ఆ మూలుగులు మనకింకా వి పిస్తూనే వున్నయ్. వినండి...వాళ్ళందరూ ఎందుకు, ఎవరికోసం చచ్చి పోతున్నారో వాళ్ళకే తెలీదు. మీకోసం, నాకోసం ఇంతమంది చావట అన్యాయం. మనిద్దరం సుఖంగా వున్నాం. మనల్ని నమ్ముకున్న వాళ్ళు చస్తున్నారు. మీరు, నేనూ యుద్ధంచేద్దాం. ఎవరు గెలిస్తే వాళ్ళు రాజ్యా కొస్తారు. మీ అభిప్రాయమేమిటి?" అన్నాడు ఉదయుడు.

అతను చెప్పినమాట అక్షరాలా నిజం. వీళ్లందరూ ఎందుకు, ఎవ కోసమో చావటం? తన స్వార్థంకోసం యిందరి ప్రాణాలు బలితీసుకో దానికంటే తనొక్కడే యుద్ధంచేస్తే అటో ఇటో తేలిపోతుందిగా! ఈ అ వసరపు రక్తపాతంగూడా వుండదు. యీ వుద్దేశంతోనే విజయసింహుడు ఉదయుని మాటలు వొప్పుకొన్నాడు.

ఇద్దరూ యుద్ధంచేస్తున్నారు. కత్తులు ఖణ ఖణ మోగుతున్నయ్ రివ్వు రివ్వున గాలిని కోస్తున్నయ్. రాపిడికి నిప్పురవ్వలు కక్కుతున్నయ్ ఎవ్వరూ వోడటల్లేదు. ఉదయుడు యువకుడు. బలంకలవాడు. విజయ నికి వయస్సు మళ్ళినా విశేషమైన అనుభవంవుంది.

ఈ శబ్దాలకు సైనికులు లేచారు. ఉదయునిమీదకి దూకబోయ్యారు విజయుడు వారించకపోతే ఈపాటికి ఉదయునిస్వరూపం పరమాణురూపంలో వుండేది. ఉన్నట్టుండి ఉదయుడు కత్తితో వొకవలయం చుట్టాడు. దెబ్బకు విజయసింహునికత్తి తునకలైపోయింది. తూలి వెల్లకిలపడ్డాడు వి యుడు. ఒక్కపోటుతో విశాలమైన రాజ్యం ఉదయుని పాదాక్రాం మవుతుంది. కానీ, ఉదయుడు ఆపని చేయలేదు. వెల్లకిలా పడిపోయినప్పుడు విజయునిముఖంలో కనిపించిన భయంకరదైన్యం అతన్ని అన్యాయానికి ది నివ్వలేదు.

చెయ్యి ఆసరాయిచ్చి విజయుణ్ని లేవదీసి "భయపడకండి. తుచ్ఛ మైన రాజ్యంకోసం, నిరాయుధుణ్ని చంపలేను. మరొకకత్తి తీసుకోండి... జయాపజయాలు దైవాధీనాలు" అన్నాడు ఉదయుడు.

విజయసింహుడు మరొకకత్తి తీసికోలేదు. నిశ్చేష్టుడై ఉదయునివైపు చూస్తూ వుండిపొయ్యాడు.

"ఎందుకు ఆలస్యం?" అన్నాడు ఉదయుడు తనే స్వయంగా ఒక కత్తిని విజయసింహునికి అందిస్తో.

"నాయనా! నేటినుంచి యుద్ధం చెయ్యను. జయాపజయాలు—నువ్వన్నట్లు దైవాధీనాలు. నీవంటి విశాలహృదయుణ్ని—దురదృష్టవశాత్తూ నువ్వే మరణించటం జరిగితే—చంపటం నాకిష్టంలేదు. నాకు చేతులురావు" అన్నాడు విజయసింహుడు గాద్గదికంగా.

"సంతోషం. మనిద్దరి మైత్రివల్ల కొన్నివేల ప్రాణాలు రక్షింపబడ్డాయి" అంటో ఉదయుడు విజయసింహుణ్ని ఆలింగనం చేసుకొన్నాడు. సైన్యాలు సంతోషధ్వానాలు చేశాయి!

* * *

సభాభవనం యిసుకవేస్తే రాలనట్టుకి టకిటలాడిపోతోంది. ప్రముఖులంతా ఉచితాసనాలమీద కూచున్నారు. ఉదయుని పీఠం రాజసింహాసనానికి సమీపంగా, కుడివేపునవుంది.

మంత్రి లేచి సభాసదులను సద్దుచేయవొద్దని హెచ్చరించి ప్రారంభించాడు.

"ఇంతకాలం మనం శ్రీ శ్రీ శ్రీ ఉదయదత్తుడుగారిని తప్పుగా అర్థం చేసుకొన్నందుకు, రాజుగారి తరఫునా మీ అందరితరఫునా వారిని క్షమాపణ కోరుకొంటున్నాను. వారు మహావీరులనీ, బుద్ధికి బృహస్పతివంటివారనీ మనందరికీ అనుభవపూర్వకంగా తెలిసిన విషయమే గనక, వాటిని గురించి తిరిగీ నేను చెప్పటం, చర్వితచర్వణమే అవుతుంది ఇంత చిన్నవయస్సులో ఇటువంటి మహత్కార్యాలు చెయ్యగలిగినది, లోకంలో ఇంతవరకూ వీరొక్కరే! ఇటువంటి వారితో మన ప్రభువుగారు సంబంధం ఏర్పరచుకోవటం ముదావహం. బంగారానికి తావిఅబ్బినట్లు వుంటుంది. రేపు రాబొయ్యే శుక్రవారంనాడు యువరాణి చారుమతీ అమ్మాయిగారికీ ఉదయదత్తుగారికీ వివాహం జరుగనున్నదని చెప్పటానికి అమితంగా సంతోషిస్తున్నాను" అని నవ్వుతూ కూచున్నాడు మంత్రి. విజయసింహునిముఖంమీద పలచనినవ్వు మెరిసింది.

"విజయసింహ మహారాజుగారికీ జై", "మహావీర ఉదయదత్తుగారికీ జై" అని సభికులు తమ తమ సంతోషాన్ని తెలియచేశారు.

ఉదయుడు లేచాడు. సభనంతా కలియచూశాడు. అత నేమి మాట్లాడబోతున్నాడో అని అందరూ ఆతురతపడ్డారు.

"మీ విశాలహృదయానికి నా ధన్యవాదాలు. ఈ సంతోష సమయంలో నేను రెండేముక్కలు చెబుదామని, ఎవ్వరి అనుమతీలేకుండా నే లేచాను. చెప్పటం అవసరమని నేను భావిస్తున్నాను.

"నాకు చిన్నప్పటినుండీ మనుష్యులని చదవటమంటే సరదా. వాళ్ల ప్రతికదలికనూ, మాటనూ, పనినీ జాగ్రత్తగా గమనిస్తుండేవాణ్ని. ఆకాంక్ష వుండటంవల్లనే ఈనాడు మీ అందరి సమక్షానా ఈ పీఠంముందు నిలవబడ గలిగాను. చాలాకాలం ఆలోచించినమీదట నేను తెల్సుకొన్నదేమిటంటే— ఏనాటికీ మానవుడిలో "స్వార్థం" అనేది పోదనీ, అది వొకప్పుడు బలంగా వుండవొచ్చు. మరొకప్పుడు బలహీనంగానూ వుండవొచ్చు. ఒక్క డబ్బు లోనే కాక, అనేకమైన ఇతరవాటిల్లో ఈస్వార్థం నిత్యమూ కనిపిస్తుంటుంది కొన్నిరకాల స్వార్థాలను, సంఘం "మంచివి"గా ముద్రగొట్టి వాటికి చక్క చెలామణీ ఏర్పరచటంవల్ల—అవి నిజంగా స్వార్థాలకుమల్లేనే కనిపించవు— చాలా నిశితంగా ఆలోచిస్తే తప్ప. దానాలు, ధర్మాలు, తటాకాలు సత్రాలు నిర్మించటం, యితర ఘనకార్యాలు చేయటంకూడా వొకరకమై స్వార్థకార్యాలే! లోకంతో సర్వసంబంధాలనూ వొదులుకొని, అరణ్యంలో తపస్సు చేసుకునే ఋషుల్లోగూడా స్వార్థంవుంది. ఇంతమంది ఐహిక బం నాల్లోపడి కొట్టుకొంటూంటే తాముమాత్రమే తపస్సుచేసి మోక్షం పొంద లనుకోవటం స్వార్థం కాకుండాపోతుందని నే ననలేను. అట్లాగే ప్రతిపనిల గూడా వ్యక్తిక్కానీ, సంఘానిక్కాని, లేక వర్గానిక్కాని వొక స్వార్థంవుం తీరుతుంది. ఆపనివల్ల ఫలితం కేవలం "డబ్బు" మాత్రమే కాకపోవచ్చు కీర్తి, ప్రేమ...వగైరాలుగూడా కావొచ్చు.

"అయితే ఈస్వార్థపు విలువలుగూడా స్థల, కాల భేదాలనుబ మారుతూంటాయి. తక్కువ మోతాదులో వున్న స్వార్థం "దుర్మార్గ అయితే—ఎక్కువ మోతాదులో వున్నది "సన్మార్గం" అవుతుంది. మోతా

రిగినకొద్దీ దాని విలువ "మంచి" పరంగా పెరుగుతూనే వుంటుంది. ఇది ను అనుభవంమీద గ్రహించిన నగ్నసత్యం.

"మొదట్లో మా నాన్నగారితో ఈవిషయాన్నిగురించి మాట్లాడినప్పుడు యన వొప్పుకోలేదు. నేను ఎదిరించాను. ఇక తనమాట విననని, తను ప్పుకొన్నా లేక పోయినా నేను చేయదలుచుకొన్న దేమిటో చేస్తానని, యనగారికి రూఢిపడిన పిమ్మట, నా ప్రయత్నాలను అభినందించటం ారంభించాడు. ఇది ఆయనకు తెలుసో తెలియదో నేను చెప్పలేను. నీ ఆయన అప్పుడు తన స్వార్థాన్ని ప్రకటించుకొన్నాడు. తన మాట ద విలువ తగ్గిపోవటం గమనించి జాగ్రత్తగా దాన్ని సరిచేసుకొన్నాడు. పెద్దరికాన్ని నిలబెట్టుకున్నాడు.

"అదేవిధంగా మొట్టమొదటిసారి యాభైమందికోయయువకులతో నేను పిడీకి, ఎవరితో చెప్పకుండా వెళ్ళినప్పుడు, కోయలు నన్ను ఎక్కడ కని ్తే అక్కడ చంపటానికి సిద్ధపడ్డారు. అది గమనించే నేను తొలిసారి బ్బు మొత్తం వాళ్ళకు పంచిపెట్టాను. క్రమక్రమంగా కోయలంతా నా ుమయి—నేను తప్ప తమకు దేవుడే లేడన్నారు. దేశాన్ని దోచుకున్న బ్బు వారి కివ్వటంవల్ల వొచ్చిన ఫలితం యిది. నామీద గౌరవంచేత కాదు ళ్ళు నన్ను నాయకుణ్ని చేసుకొంది—నా డబ్బుమీది గౌరవం. చివరికి ఆజ్ఞలేనిదే కోయలు ఆకైనా అంటుకోమన్నారు. వాళ్ళ స్వభావాలు ారటం స్వార్థంవల్లకాదని ఎట్లా అనాలో నాకు తెలియటల్లేదు.

"తొలి రోజుల్లో మీరు నన్ను దొంగ, దోపిడిగాడు, నరహంతకుడు, క్షసుడు, రక్తపిపాసి' అని దుమ్మెత్తిపోశారు. ఆ మీరే ఈరోజున హావీర ఉదయదత్తుకు జై" అన్నారు. అప్పటికీ ఇప్పటికీ నాలో భేద మిటి? ఒక యిల్లు దోచుకున్నప్పుడు దొంగ. ఒక గ్రామాన్ని దోచుకు ప్పుడు దోపిడిగాడు. అదేపనిని వందమంది సహాయంతో ఒకేసారి అనేక ామాలమీద చేసినప్పుడు రాక్షసుడు. విపరీతంగా బలం సమకూర్చుకొని రాజ్యాన్నే కాజెయ్యాలని తయారయ్యేటప్పటికి వీరుణ్నయ్యాను. మొదట ు చేసినపనికి ఆఖరున చేసిన పనికీ భేదంలేదు. ఒక యిల్లుదోస్తే దొంగ య్యాను. ఒకరాజ్యాన్నేదోస్తే వీరుణ్నయ్యాను. స్వార్థం తక్కువ ంతాదులో వున్నప్పుడు—ఇక్కడ నీచమైన విలువ యిచ్చారు.

"నేను చేసిన ఘనకార్యాలన్నీ ఎవరి మేలుకోసమూ కాదు. ఇందులో నాస్వంత తెలివితేటలూ లేవు. వ్యక్తిలో ప్రబలంగా పేరుకుపోయిన స్వార్థాన్ని నేను అవకాశాన్ని బట్టి వుపయోగ పెట్టుకున్నాను. ధనకోశంలో ఎక్కువభాగం పంచిపెడతాననే "ఆశ" చూపించకపోతే కోశ రక్షకభటులు మమ్మల్ని దోచుకోనిచ్చేవాళ్లా? ఎవరికీ తెలియకుండా కోశం దోచుకోవటం ఎట్లా సాధ్యపడుతుంది? నేను చేసిందల్లా ఏమిటంటే కోశరక్షకభటులలోని స్వార్థాన్ని నాకుగాను వుపయోగించుకోవటమే.

"బాణానికి చీటీకట్టి రాజుగారిముందుకు విసిరింది మీ సైనికుడేనంటే మీరు నమ్మతారా? పోనీ, నేను కారాగృహంలోనుండి తప్పించుకోవటానికి అంతఃపుర సహాయం చేసిందంటే నమ్మతారా? యువరాణి చారుమతీదేవి నన్ను ప్రేమించిందనీ, ఆమె, నేను ఆరాత్రి ఆగదిలోనే సుఖించామనీ, ఆమెగారే నన్ను దొంగత్రోవగుండా తప్పించిందనీచెబితే మీకు ఆశ్చర్యంగా వుంటుంది కానీ ఆశ్చర్యపడటానికి ఇందులో ఏమీలేదు. ఆమె స్వార్థం ఆమెచేత ఆపని చేయించింది. ఆమె దృష్టిలో అది స్వార్థంకాదు. "ప్రేమ" తన తండ్రికి పరమశత్రువైన నేను బంధింపబడి రేపో, మాపో వురికంబ మెక్కబోతుంటే ఎందుకు నన్ను తప్పించింది. ఇక్కడవుంటే నేను ఎటు గూడీ చస్తాను గనుక, నేను చావటం ఆమెకు దుర్భరంగనక, తండ్రి పగనీ రాజ్యక్షేమాన్నీ, రానున్నవిపత్తునీ లక్షింపక, విడిచిపెట్టింది తనకోసరం. ఈ "తన" అనేదే స్వార్థం. ఈరకం స్వార్థాన్ని మనం "ప్రేమ" అంటున్నాం.

"మీ మంత్రిగారు నన్ను పట్టుకొన్నది "కీర్తి" స్వార్థంకోసం. నేను చిక్కింది "గుట్టు తెలుసుకోవటం" అనే స్వార్థంకోసం. చారుమతి విడి పించినా విడిపించకపోయినా, ఆరాత్రి నేను తప్పకుండా వెళ్లిపొయ్యేవాణ్ణే

"చివరకి మొన్న జరిగినయుద్ధంలో నేను విజయసింహునితో "భూత దయ"గా మాట్లాడటం గూడా స్వార్థమే. మీ బలం అపారం. మా చిన్నది. కొండలమీద తిండీ తిప్పలులేవు. అందుకే "కారుణ్యం" చూపిం చాను. రాజుగారు నేను యుద్ధం చేస్తున్నప్పుడు, కత్తివిరిగి రాజుగారు ప పోయారు. అప్పుడు క్షణంలో వారినిచంపగలను. కానీ చంపకుండా

ారుకొన్నది "యుద్ధధర్మం" కోసంగాదు. నన్ను మరుక్షణాన పరమాణువు
ాపంలో చెయ్యటానికి చుట్టూ సైన్యంవుంది. అందుకే నేను "యుద్ధధర్మం"
లికొను. ఇదిగూడా వొకరకం స్వార్థంకిందికే వొస్తుంది నాదృష్టిలో.
యితే ఇటువంటి వాటికి "సంఘం" ఏనాడో "మంచి" చెలామణీయిచ్చింది
నుక—ఇవన్నీ మనకు "స్వార్థాలు"లాగా కనిపించవు. ఈరకంగా వీటికి
లవాటు పడిపొయ్యాము మనం.

"ఇంతకాలానికి నేను నేర్చుకొన్న దేమిటంటే వ్యక్తిలోనించి 'స్వార్థం'
నేది ఎప్పటికీ పోదని. అయితే దానికి పేర్లు మారవొచ్చు. ఏ పేరుకింద
లిచినా, ఎటువంటి విలువయిచ్చినా, స్వార్థం స్వార్థమే అవుతుంది."

ఉదయుడు చెమట తుడుచుకొంటూ పీఠంమీద కూచున్నాడు.
సుక వేస్తే రాలని ఆ సభయావత్తూ నిశ్చేష్టమైపోయింది.

—o—